
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
9 డిసెంబర్ 2025





# బడాబాబుల ఆగడాలకు హైడ్రా చెక్

## మియాపూర్‌లో రూ.600 కోట్ల ప్రభుత్వ భూమి కాపాడిన హైడ్రా...

## 5 ఎకరాల మక్తా మహబూబ్‌పేట చెరువు కట్ట భూమికి ఫెన్సింగ్

- 18 షెడ్లు, ప్రైవేటు బస్సు పార్కింగ్ ఖాళీ
- తప్పుడు సర్వే నంబరు 44/4తో కారు వాషింగ్ సెంటర్

**శేరిలింగంపల్లి, డిసెంబర్8(జనంసాక్షి):**
శేరిలింగంపల్లి మండలం మియాపూర్ గ్రామంలో మక్తామహబూబ్ పేట లో 5 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా సోమవారం అక్రమ నిర్మాణాలను తొలగించిది. ఈ మేరకు 5 ఎకరాల మేర ఉన్న మక్తామహబూబ్ కుంటను కబ్జా చేసేయాలనే ప్రయత్నాలను కూడా అడ్డుకుంది. ఇక్కడ కబ్జాల చెర నుంచి కాపాడిన 5 ఎకరాల ప్రభుత్వ భూమి విలువ రూ. 600ల కోట్లకు పైగా ఉంటుందని అంచనా. మియాపూర్ - బాచుపల్లి ప్రధాన రహదారికి సమాంతరంగా ఉన్న చెరువు కట్టపై 200ల మీటర్ల మేర వేసిన 18 షెట్టర్లను తొలగించింది. దుకాణాల వెనుక వైపు ప్రైవేటు బస్సుల పార్కింగ్ ఉంచిన స్థలాన్నికూడా హైడ్రా ఖాళీ చేయించింది. మియాపూర్ సర్వే నంబర్ 39లో మక్తామహబూబ్‌పేట చెరువు కట్ట కబ్జాతో పాటు.. గతంలో మైనింగ్‌కు ఇచ్చిన సర్వేనంబరు 44/5 లో ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురౌతున్నట్టు స్థానికుల నుంచి హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదు అందింది. ఒక్కో షెట్టర్(దుకాణం) నుంచి నెలకు రూ. 50 వేల చొప్పున రూ. 9 లక్షల వరకూ వసూలు చేస్తున్నట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే అక్కడ ప్రైవేటు బస్సుల పార్కింగ్‌కు స్థలాన్ని ఇచ్చి నెలకు రూ. 8 లక్షల వరకూ వసూలు చేస్తున్నారు. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదు మేరకు కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో హైడ్రా క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో పరిశీలించింది.

**బడాబాబుల అండతో..**
సర్వే నంబరు 44/5 కు బదులు 44/4 నంబరును సృష్టించి 5 ఎకరాల భూమిని కబ్జా చేసినట్టు హైడ్రా విచారణలో తేలింది. కారు వాషింగ్ సెంటర్ ఏర్పాటు చేసుకుని మొత్తం ఈ భూమిని కబ్జా చేసినట్టు వెల్లడైంది. మైనింగ్‌కు ఇచ్చిన భూమి గడువు పెంచాలని దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నిరాకరించింది. మైనింగ్‌కు ఇచ్చిన భూమిలోనే తప్పుడు సర్వే నంబరు(44/4)తో ఈ కబ్జాలకు పాల్పడినట్టు వెల్లడైంది. శేరిలింగంపల్లి తహసీల్దార్ గతంలో 2013లో నోటీసు ఇచ్చి ఈ షెట్టర్లను తొలగించినట్టు కూడా తేలింది. కబ్జాలకు పాల్పడిన కూన సత్యంగౌడ్, బండారి అశోక్ ముదిరాజ్‌ల వెనుక బడాబాబులున్నట్టు సమాచారం. వారు వెనుక ఉండి వీరితో కబ్జాల పర్వాన్ని నడుపుతున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ భూమి తమదని చెబుతున్న వారి వద్ద ఎలాంటి పత్రాలు లేకపోవడమే కాకుండా.. తాము వేరే వాళ్లతో అగ్రిమెంట్ కుదుర్చుకున్నామని చెబుతున్నారు. వేరే వాళ్లు ఎవరనేది తేలాల్సి ఉంది. ఈ లోగా ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. ఈ భూమికి ఆనుకుని ఉన్న 5 ఎకరాల చెరువు కబ్జా ప్రయత్నాలకు కూడా హైడ్రా చెక్ పెట్టింది.




## ప్రజావాణి వినతులపై తక్షణ చర్యలు

- ప్రజల సమయం విలువైనదని గుర్తింపు
- అధికారులకు చందానగర్ డీసీ శశిరేఖ ఆదేశాలు
- ప్రతి ఫిర్యాదు రికార్డు... నిర్ణీత కాలంలో పరిష్కారం
- ఈ రోజు 14 ఫిర్యాదులు అందాయి




**శేరిలింగంపల్లి, డిసెంబర్8(జనంసాక్షి):**
ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి పౌరుడు తన విలువైన సమయాన్ని, సమస్యలను నమ్మకంతో తీసుకొచ్చి అర్జీలు ఇస్తారని, కాబట్టి వారి వినతులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి తక్షణ చర్యలు తీసుకుంటామని చందానగర్ సర్కిల్ డెప్యూటీ కమిషనర్ డి. శశిరేఖ స్పష్టం చేశారు. సోమవారం చందానగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని, సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు.
పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, యూబీడీ, వెటర్నరీ, సానిటేషన్ తదితర శాఖల అధికారులు ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. వినతులు స్వీకరించడం ఎంత ముఖ్యమో, వాటిని పరిష్కరించడం కూడా అంతే కీలకమని డీసీ శశిరేఖ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజావాణి అనేది ప్రజల సమస్యలు అధికారులకు విన్నవించేందుకు అత్యంత ప్రాముఖ్యమైన వేదిక అని పేర్కొన్నారు.ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆమె కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి నిర్లక్ష్యం వీడదు, ప్రతి అర్జీని సర్కిల్ రికార్డుల్లో తప్పనిసరిగా నమోదు చేయాలని, నిర్దిష్ట సమయంలో పరిష్కరించి తీరాలని హెచ్చరించారు. ఈ చొరవలో తాను ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని మీడియాకు వివరించారు.ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 14 ఫిర్యాదులు అందాయి. అందులో టౌన్ ప్లానింగ్ శాఖకు 7, ఇంజినీరింగ్ శాఖకు 4, రెవెన్యూ-సానిటేషన్ శాఖలకు ఒక్కొక్కటి, యూబీడీ శాఖకు ఒక ఫిర్యాదు వచ్చినట్టు డీసీ తెలిపారు.కార్యక్రమంలో ఏఎంసీ రెవెన్యూ అధికారి మణికరన్, చందానగర్ ఏసీపీ నాగిరెడ్డి, వైద్యాధికారి రవి, ఎంటమాలజీ ఇన్‌చార్జి ఇందిరాబాయి, యూబీడీఅధికారి సమీరా, ఎలక్ట్రికల్ ఇన్‌చార్జి లక్ష్మిప్రియతోపాటు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి.. యువకుడు మృతి

**ఉప్పల్, డిసెంబర్ 8 (జనంసాక్షి):** ఉప్పల్ రింగ్‌రోడ్డు వద్ద బులెట్ బైక్ అదుపు తప్పి స్కిడ్ కావడంతో యువకుడు ఒకరు అక్కడికక్కడే మృతి చెందాడు. రామంతాపూర్ గోఖలేనగర్‌కు చెందిన సిద్దు (24) అనే యువకుడు ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయాడు.సోమవారం రాత్రి 12 గంటల సమయంలో రామంతాపూర్ నుంచి ఉప్పల్ వైపు వస్తున్న సిద్దు బైక్ అదుపు తప్పి రోడ్డుపై పడిపోయింది. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్టు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న ఉప్పల్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# గ్రామీణ ఎన్నికలు శాంతియుతంగా జరపాలి

- నిబంధనలు పాటించండి : ఎస్ఐ పుండ్లిక్ పిలుపు

**నవాబ్‌పేట, డిసెంబర్ 8 (జనంసాక్షి):**
నవాబ్‌పేట మండలంలో డిసెంబర్ 14న జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని నవాబ్‌పేట ఎస్ఐ పుండ్లిక్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎవరూ గొడవలకు పాల్పడరాదని, ఓటు కొనుగోలు-అమ్మకాలు చట్టరీత్యా పెనాల్టీ నేరమని హెచ్చరించారు. ఇలాంటి ప్రయత్నాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రాత్రివేళ గుంపులుగా తిరగడం, మద్యం సేవించి ఆందోళన సృష్టించడం, రాజకీయ ఒత్తిడి, బెదిరింపులు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.
మహిళల భద్రతకు ప్రత్యేక పోలీస్ బృందాలు, షీ టీమ్స్ ఏర్పాటు చేశామని, ఏ చిన్న వేధింపు జరిగినా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మహిళలకు ప్రత్యేక సహాయ బృందాలు ఉంటాయని చెప్పారు.
అభ్యర్థులు-ప్రచార కార్యకర్తలు ర్యాలీలు, మైక్ ప్రచారం, సమావేశాలకు తాసిల్దార్ అనుమతి తప్పనిసరని, కుల-మత ద్వేషం రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదని హెచ్చరించారు. రాత్రి 10 గంటల తర్వాత సౌండ్ ప్రచారం నిషేధమని, ఓటర్లకు డబ్బు-మద్యం-బహుమతులు ఇస్తే అభ్యర్థిత్వమే రద్దయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. యువత శాంతి-భద్రతల పరిరక్షణలో ముందుండాలని, ప్రలోభాలకు లోనుకాకుండా ఉండాలని ఎస్ఐ పుండ్లిక్ పిలుపునిచ్చారు. ఎలాంటి సమస్య ఉన్నా 100 లేదా 8712670039 నంబర్లకు సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "ఎన్నికలు ప్రజల కోసమే... శాంతిని కాపాడండి, నిబంధనలు పాటించండి" అని ఆయన ఆకాంక్షించారు.



## శామీర్‌పేట్ సీఐ శ్రీనాథ్‌కు శుభాకాంక్షలు తెలిపిన సిపిఎం నాయకులు



**శామీర్‌పేట్ (జనంసాక్షి) :** ఉత్తమ సేవలకుగాను దేశంలో 7వ స్థానం తెలంగాణలో మొదటి శామీర్ పేట్ ఉత్తమ పోలీస్ స్టేషన్ గా ఎంపికైన సందర్భంగా ఉమ్మడి శామీర్ పేట మండల సీఐటీయూ నాయకులు, సిపిఎం నాయకులు సోమవారం శామీర్ పేట ఎస్ హెచ్ ఓ శ్రీనాధ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించి అభినందనలు తెలిపారు. ఈ కార్య క్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కిష్టప్ప, సిపిఎం నాయకులు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేను మీ నాయకురాలుని కాదు మీ సేవకురాలని



**నవాబుపేట్ డిసెంబర్ 8( జనం సాక్షి) :** నేను మీ సేవకురాలను నన్ను ఆదరించి ఆరవ వార్డు అభ్యర్థిగా స్టోల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మమత రాఘవేంద్ర అన్నారు. ఒక్కసారి అవకాశం పులుమామిడి 6. వార్డును పూర్తిగా అభివృద్ధి చేసి తీరుస్తానని ఆయన అన్నారు. గ్రామంలోని ఉన్న సమస్యలన్నీ డ్రైనేజీ, సిసి రోడ్లు,సమస్యలను తీర్చే విధంగా పని చేస్తానని ఆమె అన్నారు. పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు ఆడుకోడానికి ఆట వస్తువులు క్రీడా ప్రాంగణాలు, పులుమామిడి గ్రామం లో గుంతలు గా ఉన్న రోడ్లను మంచిగా మంచిగాచేస్తానని ఆయన అన్నారు. యొక్క గ్రామాన్ని అభివృద్ధి మండలంలో పులుమామిడి గ్రామంలో6. వార్డును ఆదర్శ తీర్చితిద్దుతానని ఆరవ వార్డు అభ్యర్థిసులిగే మమత రాఘవేంద్ర అన్నారు.

## సంక్షేమ పథకాలను మీ వద్దకు చేరుస్తా

### కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి అనంత రెడ్డి



**మోమిన్ పేట డిసెంబర్ 8 ( జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ఎలాంటి దళారులకు ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు ఏకూర్చే విధంగా చర్యలు తీసుకుంటానని కాంగ్రెస్ పార్టీ మద్దతు అభ్యర్థి అనంత రెడ్డి పేర్కొన్నారు సోమవారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ బాల్ రెడ్డి గూడెం సర్పంచ్ అభ్యర్థి అనంతరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డులు పెన్షన్లు ఇందిరమ్మ చీరలు రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం ఇటువంటి పథకాలు ఎలాంటి భైరవికార్డులకు తావు లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ జిల్లా నాయకుడు ఎన్ నరోత్తం రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని కాంగ్రెస్ పార్టీ మద్దతు అంతర్రు బలపర్తి ఉంగరంగుర్తుకు ఓటు వేసి వార్డు మెంబర్లను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

## గ్రామ ప్రజలకు మెరుగైన సేవలందిస్తా

### మోరంగపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి సాయం మొల్ల అరుణ బుచ్చయ్య



**మోమిన్ పేట డిసెంబర్ 8 ( జనం సాక్షి) :** అధికార పార్టీ నాయకులు చేస్తున్న ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకించి ప్రజలందరికీ న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటానని మోరంగపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి సాయం మల్ల అరుణ బుచ్చయ్య పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వికారాబాద్ మాజీ డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ బలపరిచి ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని తాను సర్పంచ్గా ఎన్నికైన మరుక్షణమే ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు వృద్ధులు వికలాంగులు వితంతువులకు పెన్షన్లు రేషన్ కార్డులు అన్ని వర్గాల ప్రజలందరికీ కుల మతాలకతీతంగా రాజకీయాలకతీతంగా ప్రజా సేవ చేసి ప్రజల మన్నోలు పొందుతానని ఆమె తెలిపారు ప్రజా వ్యతిరేక విధానాల కు పాల్పడుతున్న అదిగడపాటి నాయకులకు తగిన గుణపాఠం చెబుతానని ఆమె తెలిపారు ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా ప్రజా పాలనలో భాగంగా అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు ఉంగరంగుర్తు కు ఓటు వేసి వార్డు సభ్యులతో పాటు సర్పంచ్ అభ్యర్థిని అయినా అరుణ బుచ్చయ్య ను భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు

## సేవ చేసే భాగ్యం కల్పించండి..

### అర్కతల గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటా

### సర్పంచ్ అభ్యర్థి తలారి రాధిక యాదయ్య





**నవాబుపేట, డిసెంబర్ 8( జనం సాక్షి) :** నవాబు పేట్ మండల పరిధిలోని ఆర్కతల గ్రామ ప్రజలకు శెవసేసి భాగ్యం కల్పించాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తలారి రాధిక యాదయ్య ప్రజలను కోరారు. తమకు కేటాయించిన గుర్తును చూసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమకు గ్రామంలో ప్రజల ఆదరణ లభిస్తుందని అన్నారు. గ్రామ సర్పంచిగా గెలిపిస్తే ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. యువతకు చదువుతోపాటు క్రీడల్లో రాణించేందుకు నా వంతు సహ సాగరాలు అందిస్తామని హామీ అన్నారు గ్రామంలోని పేద ప్రజలకు సేవ చేసే భాగ్యం తమకు కల్పిస్తే ఎప్పటికీ గ్రామానికి రుణపడి ఉంటామని అని తెలిపారు గతంలో తన భర్త యాదయ్య ఎంపీటీసీగా గెలుపొంది గ్రామంలోని ఉన్న సమస్యలను, సిసి రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యలు పూర్తిగా చేశారు. గ్రామంలో ఇంకా మిగిలి ఉన్న సమస్యలన్నీ నన్ను సర్పంచి గా గెలిపించి గ్రామాన్ని ఆదర్శంగా చేసే విధంగా పని చేస్తానని ఆమె తెలిపారు.అర్కతల యువ నాయకులకు, గ్రామానికి ఎన్నో సేవలు చేశారని అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటింటా తిరిగి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ వడ్డె రాములు, సంగారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గంబి బ్లాక్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, దేవయ్య, గోపాల్ రెడ్డి సీనియర్ నాయకులు యువకులు అమ్మలు అక్కలు తదితరులు పాల్గొన్నారు.

## సేవలందించేందుకే సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నా

### సర్పంచ్ అభ్యర్థి తంగడపల్లి విమలమ్మ



**మోమిన్ పేట డిసెంబర్ 8 ( జనం సాక్షి) :** గ్రామాల్లో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కారం చేసి గ్రామ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో స్వాతంత్ర అభ్యర్థిగా గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నాను దుర్గం చెరువు గ్రామ సర్పంచ్ అభ్యర్థి తంగడపల్లి విమలమ్మ పేర్కొన్నారు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఉచిత అంబులెన్స్ అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇల్లు రాజకీయాలకతీతంగా మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు గ్రామాల్లో సమస్యలు ఉన్న వ్యక్తులు ఫైనల్ కారులో జోలికి వెళ్లకుండా నేరుగా గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి సర్పంచులు లేదా పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి సమస్య పరిష్కారం చేసుకుని విధంగా చర్యలు తీసుకుంటానన్నారు ఎన్నికల్లో పోటీ చేస్తున్న విమలమ్మ కత్తెర గుర్తు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె స్వీకరించారు

## సైబర్ మోసం

**ఉప్పల్ డిసెంబర్ 08 ( జనం సాక్షి ):** హబ్సిగూడ ఏ పి కె ఫైల్ నొక్కగానే రూ. 1.09 లక్షలు మాయం 75 ఏళ్ల హబ్సిగూడ వ్యక్తి ఫేస్బుక్లోని నకిలీ డీమార్ట్ ఆఫర్ ప్రకటనను నమ్మి రూ. 1,09,610 సైబర్ మోసానికి గురయ్యారు. ఆర్డర్ కన్ఫర్మేషన్ కోసం పంపిన ఏ పి కె ఫైల్ను ఇన్స్టాల్ చేసి ఎస్ బి ఐ క్రెడిట్ కార్డ్ వివరాలు నమోదు చేయడంతో మోసగాళ్లు ఫోన్ పై నియంత్రణ పొంది ఓ టి పిలతో మూడు ట్రాన్సాక్షన్లు చేశారు. విషయం తెలుసుకున్న వెంటనే ఆయన కార్డులను బ్లాక్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

## ప్రజల ఏకాభిప్రాయంతోనే పోటీ : సుకృత అంజయ్య స్వామి



**మోమిన్ పేట డిసెంబర్ 8 ( జనం సాక్షి) :** గ్రామస్తులందరి అభిప్రాయం మేరకే గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని అన్ని పార్టీల ప్రజలు సహకరిస్తే సునాయాసంగా విజయం సాధిస్తానని దుర్గం చెరువు గ్రామ సర్పంచి అభ్యర్థి మాల శుకృత అంజయ్య స్వామి పేర్కొన్నారు సోమవారం దుర్గం చెరువు గ్రామంలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అంచలంచెలుగా పరిష్కారం చేసి ప్రతి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటానని ఆమె తెలిపారు ఇందిరమ్మ ఇండ్లు వృద్ధుల వికలాంగుల వితంతుల పెంకెళ్లు తెల్ల రేషన్ కార్డులు అర్హులందరికీ అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు ప్రతి రాజకీయ పార్టీలతో ప్రభుత్వ అధికారులతో సంబంధాలు ఏర్పరచుకొని ప్రజా సమస్యలు పరిష్కరించి గ్రామానికి ఆదర్శ గ్రామంగా తీర్చి తీర్చిదిద్దాలని లక్ష్యంతో పోటీలో ఉన్నానని మాల సుకృత అంజయ్య స్వామి తెలిపారు

## దుర్గం చెరువు రాములమ్మ ఇంటింటి ప్రచారం



**మోమిన్ పేట డిసెంబర్ 8 ( జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ఎలాంటి దళారులకు ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు ఏకూర్చే విధంగా చర్యలు తీసుకుంటానని కాంగ్రెస్ పార్టీ మద్దతు అభ్యర్థి దుర్గం చెరువు రాములమ్మ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాములమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ మైండ్లు తెల్ల రేషన్ కార్డులు పెన్షన్లు ఇందిరమ్మ చీరలు రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం ఇటువంటి పథకాలు ఎలాంటి భైరవికార్డులకు తావు లేకుండా లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని కాంగ్రెస్ పార్టీ మద్దతు జార్లో అంతర్రు బలపర్తి బ్యాటు గుర్తుకు ఓటు వేసి వార్డు మెంబర్లను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుర్గం చెరువు రాజు మర్డర్ ఇండియా నాయకుడు గౌండ్ల సత్యనారాయణ గౌడ్ మాజీ సర్పంచ్ వేమారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశం పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం అపూర్వం



**మొయినాబాద్ జనంసాక్షి డిసెంబర్08 :** ఉన్నత విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు కలుసుకొని జ్ఞాపకాలు నెమరు వేసుకోవడం అభినందనీయమని జె బి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ పిసి కృష్ణమాచారి అన్నారు. మండల పరిధిలోని అమ్మడాపూర్ చౌరస్తాలో గల జిబి ఇంజనీరింగ్ కళాశాలలో 1998 సంవత్సరంలో అప్పటి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించిన వారందరూ శనివారము జేపీ విద్యాసంస్థల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా జిబి విద్యాసంస్థల సెక్రటరీ జెవి కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు 240 మంది విద్యార్థుల సంఖ్యతో ప్రారంభమైన సంస్థ నేడు 4,500 మంది విద్యార్థులు కలిగి విశాలమైన క్యాంపస్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని సూచించారు విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ వివిధ కార్యక్రమాలు పోటీలు కార్యక్రమాలు నిర్వహించి గెలుపుని వారికి బహుమతి అందజేశారు దీంతో విద్యార్థులు అందరూ ఒక్కసారిగా సంబరపడ్డా రు జూనియర్ విజ్ఞాన్ అభ్యసించిన వారందరూ ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు చేస్తూ వివిధ దేశాలలో ప్రాంతాలలో విదేశాలలో ఉద్యోగాలు సాధించిన ఘనత వారి ప్రగతికి సంతోషమని తెలిపారు పూర్వ విద్యార్థులు సమస్త విజన్ నెరవేర్చడం చూస్తే సంతోషం అనిపిస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పూవిర్వ విద్యార్థుల కోఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి

# అభివృద్ధి చేస్తా

### మహేశ్వరం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కాకి ఈశ్వర్ ముదిరాజ్



**మహేశ్వరం,డిసెంబర్8(జనం సాక్షి):** మహేశ్వరం గ్రామ ఓటర్లందరూ ఒక్కసారి ఆశీర్వదించా లని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాకి ఈశ్వర్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా కాకి ఈశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానన్నారు. మహేశ్వరం గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి మహేశ్వరం గ్రామాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల సర్పంచ్ అభ్యర్థులను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. బీజేపీ,బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులకు ఓటు వేస్తే బూడిదలో వేసినట్టే అవుతుందన్నారు. మహేశ్వరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్,వార్డు అభ్యర్థులు భారీ మోజార్టీతో విజయం సాధిస్తారాన్ని ధీమా వ్యక్తం చేశారు.

## కొత్తపేట అభివృద్దే లక్ష్యం

### సర్పంచ్ అభ్యర్థి మనసాని రష్మీ



**కేశంపేట, డిసెంబర్ 8 (జనం సాక్షి ) :** కొత్తపేట గ్రామ అభివృద్దే తన లక్ష్యమని సర్పంచ్ అభ్యర్థి మనసాని రష్మీ అన్నారు. గ్రామంలో తన మద్దతుదారులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. పర్స్ గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ గా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి తనను గెలిపిస్తే గ్రామాన్ని మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. సర్పంచ్ గా గెలిచినా అనంతరం గ్రామ అభివృద్ధి కోసం తాను ప్రకటించిన మేనిఫెస్టోను అమలు చేసి గ్రామ అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు.

## నిరాశ్రయులకు శీతాకాల బ్లాంకెట్లు, స్వెట్టర్లు పంపిణీ



**అల్వాల్, డిసెంబర్ 8 (జనంసాక్షి):** అల్వాల్‌లో రోడ్ల ప్రక్కన నివసించే నిరాశ్రయుల కోసం శ్రీ శంకర శశాంక చారిటబుల్ ట్రస్ట్ శీతాకాల సౌకర్యాల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ట్రస్ట్ చైర్మన్ రవణి శ్రీనివాస్ నేతృత్వంలో స్వచ్ఛంద సేవకులు సుమారు 100 మందికి బ్లాంకెట్లు, స్వెట్టర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రమ్యశ్రీ, ప్రవీణ్, మధుసూదన్, ఎ ఫర్ సేవ జగన్నాథన్, గోపిపాల్ పాల్గొన్నారు.

## సుల్తాన్‌పల్లిని ఆదర్శగ్రామంగా నిర్మిస్తా

### సర్పంచ్ అభ్యర్థి ప్రభాకర్ గౌడ్ హామీ

**రాజేంద్రనగర్, డిసెంబర్ 8 (జనం సాక్షి) :** సుల్తాన్‌పల్లి గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ అభ్యర్థి ప్రభాకర్ గౌడ్ తెలిపారు. సోమవారం ఆయన ప్రతి వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ఎన్నికలలో కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్‌గా గెలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణం, ఎల్ఈడి వీధిదీపాల ఏర్పాటు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు స్వీయ ఉపాధి సంఘాల బలోపేతం, వృద్ధులు%–%వికలాంగులకు సహాయక పథకాల అందుబాటు, పచ్చదనం %ు% పారిశుద్ధ్యం మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ప్రభాకర్ గౌడ్ హామీ ఇచ్చారు.

## సుల్తాన్‌పల్లి అభివృద్ధికి 'లేడీస్ హ్యాండ్ బ్యాగ్'

### మద్దతు కోరుతున్న సర్పంచ్ అభ్యర్థి వెంకటేష్ ముదిరాజ్

**రాజేంద్రనగర్,డిసెంబర్ 8 (జనం సాక్షి) :** సుల్తాన్‌పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు సర్పంచ్ అభ్యర్థి యాటకారి వెంకటేష్ ముదిరాజ్ విస్తృత ప్రచారం నిర్వహించారు. సోమవారం ఆయన మాజీ సర్పంచ్ యాటకారి సిద్దేశ్వర ముదిరాజ్‌తో కలిసి గ్రామంలోని ప్రతి వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రజలతో సమావేశమయ్యారు.గ్రామంలో మౌలిక వసతులు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, అన్ని వర్గాల సంక్షేమం తమ ప్రధాన ప్రాధాన్యమని అభ్యర్థి తెలిపారు. ఎన్నికైన పక్షంలో చేపట్టనున్న ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించారు. ముఖ్యంగా గ్రామంలోని రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థను పూర్తిగా అప్‌గ్రేడ్ చేయడం, ప్రతి ఇంటికి శుద్ధి చేసిన తాగునీటి సరఫరా, ఎల్ఈడి వీధి దీపాల ఏర్పాటు ద్వారా గ్రామాన్ని వెలుగులతో నింపడం, నిరుద్యోగ యువకులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, చిన్నతరహా ఉపాధి అవకాశాల కల్పన, మహిళలకు స్వీయ ఉపాధి సంఘాల బలోపేతం, గ్రామంలో పచ్చదనం పెంపు, పారిశుద్ధ్యం మెరుగుదల, వృద్ధులు, వికలాంగులకు సహాయక పథకాల సులభ లభ్యత ,సుల్తాన్‌పల్లి అన్ని రంగాల్లో ముందుకు సాగాలంటే ఎన్నికల సంఘం కేటాయించిన 'లేడీస్ హ్యాండ్ బ్యాగ్' గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని వెంకటేష్ ముదిరాజ్ ప్రజలను అభ్యర్థించారు.

## ముచ్చింతల్ గ్రామంలో ఎన్నికల నియమావళి ఉల్లంఘన

### ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు



**రాజేంద్రనగర్, డిసెంబర్8 (జనంసాక్షి) :** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్నికల ప్రమాణాలను ఉల్లంఘించిన ఘటన చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన ప్రకారం.. ఈ నెల 7న రోజువారీ విధులకు హాజరైన శంషాబాద్ ఎస్ఐ సి. రాఘవేందర్‌కు, ముచ్చింతల్ గ్రామంలో ఇద్దరు వ్యక్తులు బహిరంగంగా ఉచితంగా చీరలు పంపిణీ చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం అందింది. తద్వారా, పెట్రోల్ మొబైల్–I సిబ్బంది జనార్ధన్, అశోక్, ఇద్దరు కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అక్కడ కొంతమంది గ్రామస్థులు గుమిగూడి ఉండగా, ఇద్దరు వ్యక్తులు చీరలు పంచుతున్నట్లు గుర్తించారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని వివరాలు అడిగారు. విచారణలో వారిలో ఒకరు కథుల సుబాష్ (30), వ్యాపారి, ఎస్సీ–మాదిగ, ముచ్చింతల్ గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. మరో వ్యక్తి కారుకొండ హరేష్ (30), మున్నూర్కాపు, అదే గ్రామానికి చెందినవారు అని చెప్పారు. గ్రామ ప్రజల ఓట్లు పొందేందుకు ఉచితంగా చీరలు పంపిణీ చేస్తున్నట్లు ఇద్దరూ అంగీకరించారు. ఈ విషయంపై ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఆసియా పవర్‌లిఫ్టింగ్‌లో ప్రగతి మహావాది రజతంతో భారత్‌కు గర్వకారణం



**రాజేంద్రనగర్, డిసెంబర్8(జనంసాక్షి) :** ఇస్తాంబుల్‌లో జరిగిన 2025 ఆసియా మహిళల మాస్టర్స్, ఓపెన్ క్లాసిక్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్లో భారత్‌కు చెందిన ప్రగతి మహావాది మొత్తం రజత పతకం గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గండిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ ఆమెను ఘనంగా సన్మానించారు. దేశం గర్వపడేలా ప్రేరణ నిచ్చిందని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె సాధించిన వ్యక్తిగత పతకాలు డెడ్‌లిఫ్ట్ – బంగారు పతకం, స్క్వాట్ రజత పతకం,బెంచ్‌ప్రెస్– రజత పతకంలు ఉన్నాయి. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ గుండం బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలు



**అల్వాల్, డిసెంబర్ 8 (జనంసాక్షి):** అల్వాల్‌లోని అతి పురాతనమైన శ్రీ గుండం బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు మంగళవారం (డిసెంబర్ 9) నుండి శనివారం (డిసెంబర్ 13) వరకు అంగరంగ వైభవంగా నిర్వహించబడతాయని ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచారి తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హెూమాలు, వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఆలయం ప్రాంగణంలో భక్తుల కోసం అన్ని సౌకర్యాలను కూడా ఏర్పాటు చేశారు.

## దినకర్‌నగర్ రోడ్లు, మురుగు, స్వచ్ఛత సమస్యలు పరిశీలించిన కార్పొరేటర్



**అల్వాల్, డిసెంబర్ 8(జనంసాక్షి):** కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఏఈ వరుణ్‌తో కలిసి సోమవారం దినకర్ నగర్ రోడ్ నం.17లో రోడ్లు, మురుగు నీటి పైపు లైన్, స్వచ్ఛత సమస్యలను పరిశీలించారు. స్థానికులు రహదారులపై కొత్త సిసి రోడ్ల నిర్మాణం, పాత మురుగు పైపులను పునరుద్ధరించడం, కుక్కల బెడద సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేటర్ సంబంధిత అధికారులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రామారావు, వీణా, పోచయ్య, ప్రెమ్, సాజిద్‌లు పాల్గొన్నారు.ద

## అల్వాల్ ప్రజావాణి

### రోడ్డు–డ్రైనేజ్ సమస్యలపై నేతల వినతులు



**అల్వాల్, డిసెంబర్ 8 (జనంసాక్షి):** అల్వాల్ మునిసిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పలు సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. తన పరిధిలోని ధోబీ ఘాట్‌లో బోర్వెల్ చెడిపోయి, స్థానికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అదేవిధంగా, లయోలా కాలేజీకి వెళ్ళే దారిలోని సాయిబాబా నగర్ కమాన్ వద్ద డ్రైనేజ్ వ్యవస్థ పాడై, పాదచారులు ఇబ్బంది పడుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీణ్, సాజిద్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు శివనగర్ కాలనీ ప్రెసిడెంట్, వెంకటాపురం కాలనీ వాసులు సుభాష్ నగర్‌లో గాయత్రి నగర్ వెళ్లే రోడ్డులో కబ్జా సమస్యను పరిష్కరించాలని. రోడ్డుపై ఏర్పాటు చేసిన గ్రిల్స్ కారణంగా పాదచారులు బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని, వాటిని తొలగించి రోడ్డును పునరుద్ధరించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. శివనగర్‌లో మౌలిక వసతులు కల్పించే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, కేబుల్ శేఖర్, సత్యనారాయణ, నరేష్, దశరథ్ యాదవ్ పాల్గొన్నారు.



## పిజెటిఏయులో మాదిగ ఉన్నతాధికారులకు మాదిగ సంఘాల నేతల సన్మానం

**రాజేంద్రనగర్, డిసెంబర్5(జనంసాక్షి) :** రాజేంద్రనగర్‌లో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డీన్ పీజీ స్టడీస్‌గా ఎంపికైన డాక్టర్ కే.బీ. ఈశ్వరి, టాసా ఉపాధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ జె. కమలాకర్‌ను మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు, వివిధ పార్టీల మాదిగ సంఘ నేతలు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా మాదిగ విద్యార్థులు, ఉద్యోగులు, అధ్యాపకులు, కార్మికులకు అండగా నిలవాలని ఉన్నతాధికారులను కోరారు. అలాగే మాదిగ సంఘాల నాయకులు కూడా విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న మాదిగ వర్గాలకు మద్దతుగా ఉంటామని తెలిపారు. సన్మాన కార్యక్రమంలో వనం నరసింహ మాదిగ, శంకర్ రావు మాదిగ, రామచందర్ మాదిగ, హరినాథ్, ధనుంజయ, మహేష్, జీవన్ దాస్, జాన్ పాల్, యాదయ్య, ఎం.శ్రీనివాస్, సూర్యం, నవీన్ కుమార్, భీమయ్య, వెంకటేష్, బాలసుబ్రమణ్యం, విశాల్, సురేష్, రాధాకృష్ణ, ఎం. రాజు పాల్గొన్నారు.



## కాప్రా డివిజన్ సమస్యలు పరిష్కరించాలని వినతి

**కాప్రా, డిసెంబర్ 8 (జనంసాక్షి)** కాప్రా డివిజన్ పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ కు కాప్రా డివిజన్ యువ నాయకుడు గోగికార శివకుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కాప్రా డివిజన్ పరిధిలోని సాయి నగర్ స్మశాన వాటిక ముందు నెలకొన్న మట్టి కుప్పలు, ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. సాయి నగర్, సాయిబాబా నగర్ ప్రాంతాల్లో నెలకొన్న స్ట్రీట్ లైట్ సమస్యలు కారణంగా ప్రజలు చీకట్లో ఇబ్బంది పడుతున్నారని వెంటనే కాప్రా డివిజన్ సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు.

## చిల్కానగర్ పాఠశాల గదులకు నిధులు కేటాయించండి



**ఉప్పల్ డిసెంబర్ 08 ( జనం సాక్షి ):** చిల్కానగర్ యం పి పి ఎస్ ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థపై కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆమె ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ను కలిసి, అదనపు గదుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే నిధుల కేటాయింపునకు సానుకూలంగా చర్యలు తీసుకుంటానని డైరెక్టర్ హామీ ఇచ్చారు. దీంతో పాఠశాల నిర్మాణ పనులు త్వరలో మొదలయ్యే అవకాశం ఉంది.

## నిజాయితీగా పార్టీకి సేవలు అందిస్తున్న తమపై కక్షపూరిత చర్యలు తగవు

### మాజీ జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య



**యాచారం, డిసెంబర్ 8(జనం సాక్షి) :** యాచారం మండల కేంద్రంలోని మాల్ గ్రామంలో మాజీ జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ వివిధ పత్రికల ద్వారా నిజాయితీగా పార్టీ జెండాను మోస్తూ సేవలు అందిస్తున్న మా మీద కక్షపూర్వకంగా చిన్నచూపు చూస్తూ దళితులు అంటే చిన్న చూపు చూస్తూ పార్టీ నిబంధనలకు విరుదంగా పనిచేసినట్లు పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పత్రికల ద్వారా తెలుసుకున్నామని అన్నారు. మాల్ కేంద్రం లో ప్రత్యర్థులకు మద్దతు ఇస్తూన్నారని చేసిన ప్రకటన పూర్తిగా అవాస్తవం అని అన్నారు. యాచారం మండలం లో స్థానిక పంచాయతీ ఎన్నికల్లో గ్రామాల వారిగా వారికి అనుకూలంగా ఉన్నవారికి మద్దతు ఇస్తున్నారని అట్టి విషయంలోఅట్టి విషయంను ఆలోచించకుండా దళితులమైన మా మీద నిందలు మోపి ఆర్తి హై కమాండ్ కు అబద్ధాలు ప్రచారం చేసి నిజాలు తెలుసుకోకుండా పార్టీ నుంచి బహిష్కరించడం అన్యాయమని అన్నారు. కేంద్రంలో కర్నాటి రమేష్ గౌడ్ ప్రవర్తన పార్టీకి నష్టం కలిగించే విధంగా ఉందని ఇట్టి విషయంలో పార్టీ పెద్దలు ఆలోచించి అతనిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. యాచారం మండలంలో దళిత మహిళా జడ్పిటిసి అని గెలిచిన నాటి నుంచి అవమానిస్తూ వచ్చారని ఆరోపించారు. ప్రపంచ ఎన్నికల్లో మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఉన్న బి ఆర్ ఎస్ నాయకులకు ఒక న్యాయం మాల్ గ్రామంలో మరో న్యాయమా అని అన్నారు. విషయంలో మండల బిఆర్ఎస్ నాయకులకు అన్యాయం జరిగిందని అన్నారు. మాల్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుభాని పార్టీ నాయకులకు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆరు వార్డు సభ్యులు కేటాయించారని అన్నారు. టి విషయంలో ఇట్టి విషయం ను నీలాదీసినందుకు నామీద కక్ష సాధింపు చర్యలకు పూనుకున్నారని అన్నారు. త్వరలో భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు.

## గ్రామ అభివృద్దే లక్ష్యం ఒక్క అవకాశం ఇవ్వండి.. ఉంగరం గుర్తుకు ఓటేయండి

### ప్రచార పర్వంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి దేవిదాస్ రాథోడ్

### బ్రహ్మరథం పడుతున్న గిరిజన ప్రజలు



**బొంరాస్ పేట, దుద్యాల డిసెంబర్ 8 (జనం సాక్షి) :** దుద్యాల మండలం సత్తార్ కుంట తండా గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని ఒక్క అవకాశం ఇచ్చి ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సేవ చేసుకుంటానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దేవదాస్ రాథోడ్ అన్నారు. చిన్నతనములోనే తండ్రిని కోల్పోయి ఎంసీఏ పూర్తి చేసిన ఆయన సాఫ్ట్ వేర్ ఉద్యోగం వదులుకొని గత రెండు సంవత్సరాలుగా గ్రామ ప్రజల మధ్యలో ఉంటూ సీఎం రేవంత్ రెడ్డి, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్ తిరుపతిరెడ్డి,దుద్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుటి శేఖర్ సహకారంతో గ్రామంలో సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ముందుకు సాగుతున్నాడు. ఈ సందర్భంగా దేవదాస్ రాథోడ్ మాట్లాడుతూ గ్రామంలో రెండు సంవత్సరాలుగా చేసిన పనులు,రానున్న రోజుల్లో చేయనున్న పనులకు సంబంధించి వివరాలను తెలిపారు. ఇప్పటికే నామ్య నాయక్ తండాలో రూ. 5 లక్షలు,బొల్లిబాయితండాలో రూ. 15 లక్షల సిసి రోడ్డు వేయడం జరిగిందన్నారు. త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా సత్తార్ కుంట, పీర్లగడ్డ తండాలో వేరువేరుగా బోరు వేయడం జరిగిందని,సత్తార్ కుంట తండా గ్రామపంచాయతీ కార్యాలయానికి తన సొంత స్థలం కేటాయించాలని,రూ. 30 లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని,ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయన్నారు. సత్తార్ కుంట తండా నుండి చిల్ముల్ మైలారం వరకు రూ. 4 కోట్లతో బీటీ,సిసి రోడ్డు,హంసన్పల్లి నుండి చెట్టుపల్లి తండా వరకు రూ. 4.5 కోట్లతో బీటీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయన్నారు. సత్తార్ కుంట తండా, రూ. 30 లక్షలు, బొల్లిబాయి తండాలో అంగన్వాడీ భవన నిర్మాణాలకు రూ. 30 లక్షలు, ఫీల్ రాగడ్డ తండా నుండి చిల్ముల్



మైలారం బాపల్లి తండా వెళ్లే రోడ్డు వరకు రూ. 3 కోట్లు,సత్తర్ కుంటతండా నుండి లింగంపల్లి వరకు బీటీ రోడ్డు కోసం రూ. 4 కోట్లు, సత్తార్ కుంట తండాలో అంతర్గత సీసీ రోడ్లు రూ. 25 లక్షలు,డ్రైనేజీ నిర్మాణానికి రూ. 30 లక్షలు,బొల్లిబాయి తండాలో సీసీ రోడ్డు రూ .20 లక్షలు, అండర్ డ్రైనేజీకి రూ. 30 లక్షలు, గడ్డమీద తండాలో త్రాగునీటి బోరు కోసం రూ. 3.5 లక్షలు, పీర్లగడ్డ తండాలో వాటర్ ట్యాంకు నిర్మాణానికి రూ. 15 లక్షలు, పిర్లగడ్డ తండాలో సీసీ రోడ్డు అండర్ డ్రైనేజీ నిర్మాణానికి రూ .15 లక్షలు,పిర్లగడ్డ తండాలో అంగన్వాడీ భవన నిర్మాణానికి రూ .30 లక్షలు నిధులకు అనుమతులు రావడం జరిగిందని తెలిపారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని ఓటర్లను కోరారు.

## శామీర్‌పేట్ సీఐ శ్రీనాధ్‌ను సన్మానించిన బీజేపీ నాయకులు



**శామీర్‌పేట్ ( జనం సాక్షి) :** కేంద్ర మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన పోలీస్ స్టేషన్ జాబితాలో అత్యుత్తమ పోలీస్ స్టేషన్ జాబితాలలో సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని శామీర్పేట్ పోలీస్ స్టేషన్ జాతీయ స్థాయిలో ఏడవ ర్యాంకును తెలంగాణలో సైబరా బాద్ మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నందున సీఐ శ్రీనాథ్ గారిని అలాగే ఎస్సై సోమిరెడ్డి ఎస్సై శశివర్ధన్ రెడ్డి లను శాలువతో సత్కరించి శుభా కాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యకమంలో వంగరి హృదయ్ కుమార్ మాజీ వైస్ ఎంపీపీ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, తపట్ల నరేందర్ గౌడ్ ముడుచింతలపల్లి మున్సిపల్ అధ్యక్షులు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి నరని దయాకర్, బీజేపీ శామీర్ పేట్ మండల ప్రధాన కార్యదర్శి తుంకి భాస్కర్, బీజేపీ ఉమ్మడి మండల సీనియర్ నాయకులు తుమ్మ వివేకానంద్, బీజేపీ మున్సిపల్ ఉపాధ్యక్షులు దొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 10, 11న భారతదేశం ఎస్ డిజి-1బి శాంతి, న్యాయం సమన్వత జాతీయ సదస్సు



**చేవెళ్ల, డిసెంబరు 08 (జనంసాక్షి)** చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 10, 11వ తేదిల్లో భారతదేశం ఎస్ డిజి-1బి శాంతి, న్యాయం, సమన్వత సమాజాల బలపరిచడం అనే అశంపై రెండు రోజుల పాటు జాతీయ సదస్సు నిర్వహించడం జరుగుతుందని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కాంచనలత తెలిపారు. సోమవారం చేవెళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజు పాటు ఆర్థిక శాస్త్ర విభాగం ఆద్వర్యం లో జరుగుతున్న జాతీయ సదస్సు శాంతి వంటి ఆధునిక సవాళ్లపై చర్చించడానికి పండితులు, విద్యావేత్తలు, విధాన నిపుణులు, పరిశోధకులను ఒకే వేదికపై తీసుకరావడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఈ ప్రారంభ సమావేశానికి తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. వి. బాలకిష్టా రెడ్డి, భారత రాష్ట్రపతి కెఆర్ నారాయణన్ మాజీ ఒఎస్డి ప్రెస్ సెక్రటరీ సత్య నారాయణ సాహు, తెలంగాణ ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ప్రొ. ఆర్. లింబాద్రిలు ముఖ్యఅతిథిగా హజరు కానున్నారని తెలిపారు. అలాగే 11వ తేదిన జరిగే వీడ్కోలు సమావేశంలో సోషల్ సైన్స్ ఫ్యాకల్టీ డీన్, ఐసీఎస్ఎస్ఆర్ దక్షిణ ప్రాంత కేంద్ర డైరెక్టర్ సీనియర్ ప్రొ. బి. సుధాకర్ రెడ్డి, తెలంగాణ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ పి. బాలా భాస్కర్ లు హజరు కానున్నారని తెలిపారు. శాంతి, న్యాయం, సమన్వత సామాజిక అభివృద్ధిపై లోతైన చర్చను ప్రోత్స హించడానికి రూపొందించిన ఈ జాతీయ స్థాయి శాస్త్రీయ, సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశం లో అధ్యాపకులు డా. మహమ్మద్ అబ్దుల్ మాలిక్, కవిత, కె. సూర్యనారాయణ, షాజహాన్ సిద్ధికి ఉన్నారు.



## బతికినంత కాలం తనతోనే ఉంటానని

అది ఒక్కరోజైనా ఒక గంట అయినా, ఒక నిమిషమైనా అంటూ హెచ్ఐవిని జయించి పెద్దలను ఎదిరించి ప్రేమతో పెళ్లి చేసుకుంటారు. సినిమాలో హెచ్ఐవి అంటువ్యాధిని దాటి ప్రేమ పెళ్లి చేసుకున్న ఓ యదార్థ సంఘటనను తెరకెక్కించారు. ప్రేమకు ప్రేమే శత్రువు.. అది తల్లితండ్రులైనా, మరొక్కరైనా అనేది ఈ మూవీలో స్పష్టంగా చూపించారు. ప్రేమ అంటే మోజు కాదు, ప్రేమ అంటే త్యాగం, నిలబడడం అనే మంచి సందేశంతో ఈ సినిమాను నిర్మించారు. అందరినీ ఆలోచింపజేసి ప్రేమలో ఉన్న ఘనతను, మాధుర్యాన్ని చాటిన డైరెక్టర్ సాయిల్ కంపాటి అలియాస్ బోస్, నిర్మాత వేణు ఉడుగుల రాహుల్ మోపిదేవి పట్ల ప్రశంసలు జల్లు కురుస్తోంది. ఇలాంటి మరెన్నో సినిమాలతో సమాజాన్ని సన్మార్గంలో నడిచేలా కృషి చేస్తారని సినీ అభిమానులు ఆశిస్తున్నారు.





# హెచ్ఐవీని ఎదిరించి.. ప్రేమను జయించి..



## కంటి పాప జీవితాన్నే కాటేసిన తండ్రి

**20 ఏళ్లొచ్చాక శరీరంలోకి ఎయిడ్స్ బ్లడ్ ఎక్కించిన వైనం**

**రాజు వెడ్స్ రాంబాయి సినిమాలో ఆసక్తికరమైన పాత్ర**

**ప్రేమకు ప్రేమే శాశ్వత శత్రువు..**

**ప్రేమకు ప్రెస్టేజీ అడ్డంకి**

**'జనంసాక్షి'తో డైరెక్టర్ సాయిలు కంపాటి, నిర్మాత వేణు ఉడుగుల రాహుల్ మోపిదేవి**

రాజు వెడ్స్ రాంబాయి గత నెల 21న విడుదలైన ఓ సాధారణ మూవీ యావత్ తెలంగాణలో ఆసక్తి రేకెత్తించింది. వరంగల్ ఖమ్మం జిల్లాల సరిహద్దుల గ్రామాల్లో జరిగిన నిజ జీవిత సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం విశేష ఆదరణ పొందింది. సహజత్వం ఉట్టిపడే పాత్రలు, కండ్ల ముందు కదలాడినట్టుగా సన్నివేశాలు తీర్చిదిద్దడంలో సినీ కార్మికుల కష్టం ప్రతిబింబించింది. దర్శకత్వం, స్క్రీన్ ప్లే, కథ సాయిలు కంపాటి అలియాస్ బోస్, వేణు ఊడుగుల రాహుల్ మోపిదేవి నిర్మాత, హీరో హీరోయిన్‌గా అఖిల్ రాజ్, తేజస్విరావు నటించిన సినిమా చిన్నదే అయినా పెద్ద సంచలనం సృష్టించింది. ఇప్పటికే థియేటర్లలో ఫుల్ కలెక్షన్లతో ఆడుతున్న మూవీపై తెరకెక్కించిన మూవీ దర్శక నిర్మాతలను జనంసాక్షి పలకరించి ప్రత్యేక కథనంగా సమాజం ముందుంచే ప్రయత్నం చేసింది.




మిద్దెల సత్యనారాయణ,
రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి)

సినిమాలో ప్రత్యేకంగా మనం గమనిస్తే పూర్తిస్థాయిలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న నాటి వేషాధారణ, భాషా విధానం, మట్టి మనుషుల ప్రవర్తనతో పాటు ఓ గ్రామంలో జరిగిన యదార్థ ఘటన ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. హీరో హీరోయిన్ ఒకరంటే మరొకరు ప్రాణతిప్రాణంగా ప్రేమించుకుంటారు. హీరోయిన్ కుటుంబం కంటే హీరో కుటుంబం నిరుపేద కుటుంబం. తక్కువ కులానికి చెంది ఉండడం, ఆర్థికంగా అంతగా లేకపోవడంతో హీరోయిన్ తండ్రి తన కూతురును ప్రభుత్వ ఉద్యోగికి ఇచ్చి పెళ్లి చెయ్యాలని నిర్ణయించుకుంటాడు. పరువు అనేది కులం అనేది కట్టుకున్న అడ్డుగోడ లాంటిదని, దాని ద్వారా శారీరకంగా చంపడం లేదా మానసికంగా చంపడం రెండు ఉన్నట్టు చూపించారు. ప్రేమ అంటే నిలబడడం, ప్రేమ అంటే త్యాగం చేయడం అనే అంశాన్ని పూర్తిగా తెరకెక్కించారు. ప్రేమ కోసం తేజస్విరావు అలియాస్ రాంబాయి తన తండ్రిని ఎదిరించి.. నా ఒంటిని కొట్టగలడు, కానీ నా మనసును కొట్టలేడని నిర్ణయించుకొని హీరోను కలవడానికి వెళ్తుంది. ఈ సినిమాలో ప్రేమకు ప్రేమే శాశ్వత శత్రువు అనే కథను ప్రధానంగా చూయించారు డైరెక్టర్ సాయిలు కంపాటి. తండ్రి పాత్రలో నటించిన చైతన్య జొన్నలగడ్డ తన కూతురు రాంబాయి రెండు సంవత్సరాల వయసు ఉన్నప్పుడు భవిష్యత్తులో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా కూతురుకు టీకా వేయిస్తాడు. ఈ క్రమంలో ఆ నొప్పికి ఏడుస్తున్నప్పుడు ఆడించి లాలిస్తాడు. అదే కూతురు 20 ఏళ్లు వయసొచ్చేనాటికి తేజస్విరావ్ (రాంబాయి)కి తను ప్రేమించిన వ్యక్తి చిన్న స్థాయికి తగిన వాడని, కులం తక్కువ వ్యక్తి అని ఆర్థికంగా ఆస్తిపాస్తులు లేవని గమనించిన తండ్రి.. ఎలాగైనా కూతురు ప్రేమను ప్రెస్టేజ్‌తో ఓడగొట్టించాలని భావిస్తాడు. చివరికి తను పనిచేసే ప్రభుత్వాసుపత్రిలో హెచ్ఐవి ఎయిడ్స్ బ్లడ్‌ను తన కూతురుకు ఇంజక్షన్ ద్వారా ఇచ్చేస్తాడు. దీంతో ఆ కూతురు ఎయిడ్స్ వ్యాధికి గురై ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంటుంది. గ్రామస్తులకు ప్రజలకు దూరంగా ఉంటుంది. చివరికి కన్న తల్లిదండ్రులు కూడా దగ్గరికి తీసుకోరు. దీన్ని గమనించిన హీరో అఖిల్ అలియాస్ రాజు, తేజస్విరావు రాంబాయి దగ్గరికి వెళ్లి ప్రేమతో దగ్గరికి తీసుకుంటాడు. దీంతో తేజస్వి రావు తన దగ్గరికి రావొద్దు అని ఎన్నిసార్లు అఖిల్ రాజ్ (రాజు)కు చెప్పినా వినిపించుకోకుండా తనను దగ్గరికి తీసుకొని కౌగిలించుకొని ప్రేమను చూపుతాడు.